**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.05-09-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/200- విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2013-2014 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు రూ.1978.02 లక్షల అంచనా విలువతో 25 పనులు చేపట్టుట కొరకు కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.1/169, తేది: 25-04-2013న అనుమతి యిచ్చినారు.

తదుపరి సదరు తీర్మానమును ప్రభుత్వము వారికి పంపగా, ప్రభుత్వము వారు సదరు పనులు సూత్రప్రాయముగా ఆమోదము తెలుపుచూ ఈ దిగువ తెలిపిన పనులకు పనియొక్క పేరు సవరించి ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరియున్నారు.

కావున, ఈ దిగువ తెలిపిన పనులకు పనియొక్క పేరు సవరించి ప్రతిపాదనలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారిముందుంచడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | కౌన్సిల్ తీర్మానము నెం.1/169, తేది: 25-4-2013 ప్రకారము పని వివరము. | సవరించబడిన పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | 1 | ఊర్మిళా సుబ్బారావు నగర్ మరియు కబేళా రోడ్డు జంక్షన్ నందు కల్వర్టు నిర్మాణము | జోజినగర్ అవుట్‌ఫాల్ డ్రైయిన్ పొడిగించుట | 25.00 |
| 2 | 3 | ప్రకాశం బ్యారేజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్‌ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మాణము మరియు నేవిగేషన్ ఛానల్ మీద ఫుట్ బ్రిడ్జి నిర్మాణము | ప్రకాశం బ్యారేజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్‌ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మించుట. | 185.00 |
| 3 | 3 | పి.హెచ్. ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారికి 10 MGD స్కీము క్రింద పేమెంట్ చేయుటకు. | రామలింగేశ్వర నగర్ 10 MGD మంచినీటి పథకము క్రింద బ్యాలన్స్ వర్కులు పూర్తి చేయుటకు. | 18.82 |

కావున, పై ప్రతిపాదనలు పరిపాలనా సంబంధిత ఆమోదము కొరకు కమీషనరు మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ, హైదరాబాదు వారికి పంపుటకు ఆమోదము కోరటమైనది. (ఆర్.సి.వి1-144464/2010).

2/201- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు JNNURM Transitional Phase నిధులతో గుణదల రైల్వే క్రాసింగ్ వద్ద ROB మరియు అప్రోచ్ రోడ్డు నిర్మాణము, సింగ్‌నగర్, వాంబే కాలనీ వద్ద ROB నిర్మాణము మరియు మధురానగర్ రైల్వే క్రాసింగ్ వద్ద RUB నిర్మాణము చేపట్టుటకు ప్రాధమిక అంచనా వ్యయం రూ.150.00 కోట్లకుగాను ప్రతిపాదనలు పంపించవలసినదిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి ఛాంబరు నందు ది.29-05-2013 నాటి సమావేశము నందు రికార్డు చేయబడినది. సదరు మీటింగ్ యొక్క మీనిట్స్ గవర్నమెంటు

మెమో నెం.23896/UBS/2012, dt.12-07-13 ద్వారా తెలియజేయడమైనది. ఈ ప్రతిపాదనల మంజూరు మొత్తములో కేంద్ర ప్రభుత్వ వాటా 50%, రాష్ట్ర ప్రభుత్వ వాటా 20% మరియు నగరపాలక సంస్థ 30% భరించవలసియున్నది. కావున పైన తెలిపిన రెండు ROBలు, 1 అప్రోచ్ రోడ్డు మరియు ఒక RUB చేపట్టుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది. (ఆర్.సి. నెం.EE4-24844-I/04).

3/202- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు JNNURM Transitional Phase నిధులతో గుణదల రైల్వే క్రాసింగ్ వద్ద ROB మరియు అప్రోచ్ రోడ్డు నిర్మాణము, సింగ్‌నగర్, వాంబే కాలనీ వద్ద ROB నిర్మాణము మరియు మధురానగర్ రైల్వే క్రాసింగ్ వద్ద RUB నిర్మాణము చేపట్టుటకు ప్రాధమిక అంచనా వ్యయం రూ.150.00 కోట్లకుగాను ప్రతిపాదనలు పంపించవలసినదిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి ఛాంబరు నందు ది.29-05-2013 నాటి సమావేశము నందు రికార్డు చేయబడినది. సదరు ప్రతిపాదనలకు Detailed Project Report తయారుచేసి కేంద్ర ప్రభుత్వ మంజూరుకై పంపవలసియున్నది. అట్టి DPR తయారు చేయుటకు కన్సల్‌టెంట్‌ను నియమించుటకు ఇ.ఓ.ఐ. పద్ధతిపై టెండరు పిలువడమైనది. సదరు కన్సల్‌టెండ్ వ్యయము ప్రాజెక్ట్ మంజూరు తదుపరి కేంద్ర ప్రభుత్వము ద్వారా రియింబర్స్‌మెంటు పొందుటకు అవకాశము కలదు.

సదరు టెండరు నందు ఈ క్రింద తెలిపిన సంస్థలు టెండర్లు దాఖలు చేసియున్నారు.

1. M/s. STUP Consultant, Chennai
2. M/s. SSK Infra, Khammam

సాంకేతికముగా, M/s. STUP Consultant, Chennai వారు మాత్రమే అర్హత పొందియున్నారు. వారి టెండరు విలువ రూ.107.77 లక్షలుగా దాఖలు చేసియున్నారు. సదరు టెండర్లపై సంప్రదింపులు జరుపగా, రూ.101.41 లక్షలకు (13.50% సర్వీసు ట్యాక్సుతో కలిపి) అంగీకరించినారు.

సదరు టెండరును గవర్నమెంటు ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.925 ఎం.ఏ., తేది: 05-06-2013 ద్వారా ఏర్పాటు చేయబడిన టెండరు కమిటీ ముందు ది.09-07-2013న ఉంచడమైనది. టెండరు కమిటీ వారు పరిశీలించి ఆమోదించినారు.

కావున DPR తయారు చేయు పనిని M/s. STUP Consultant, Chennai వారికి పనిని అప్పగించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు మరియు ప్రభుత్వము వారికి సిఫార్స్ చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.E.E.4-24844-II/2004).

4/203- విజయవాడ నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా ఛార్జీలు ట్యాప్ రేటు, మీటరు రేటు పద్ధతిపై గలవి మరియు డ్రైనేజి ఛార్జీలు ప్రైయివేటు ఏజెన్సీల ద్వారా ప్రతి 2 నెలలకు ఒకసారి డిమాండు తయారు చేసి ఇచ్చుటకు మరియు పన్నులు వసూలు చేయుటకు సర్కిల్ (1 & 2 లకు) వారీగా థర్డ్ పార్టీ ఏజెన్సీ ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలువగా ఈ క్రింది విధముగా బిడ్లు వచ్చియున్నవి.

1) <u>సర్కిల్ - 1</u>

మెస్సర్స్. శ్రీనివాసా ఇంజనీరింగ్ వర్క్స్, హైదరాబాదు, 7.49 %

పై బిడ్డరు (4వ పిలువ నందు) వసూలు చేసిన మొత్తము నుండి 7.49% వారికి కమీషన్ చెల్లించుటకు టెండరు దాఖలు చేసియున్నారు. అందుపై సి.ఇ. గారి ఆదేశానుసారము సంప్రదింపులు జరుపగా, వసూలు చేసిన మొత్తముపై 7.44% నకు చేయుటకు అంగీకరించియున్నారు. మరియు సర్వీసు ట్యాక్సు అదనము.

2) <u>సర్కిల్ - 2</u>

మెస్సర్స్. శ్రీనివాసా ఇంజనీరింగ్ వర్క్స్, హైదరాబాదు, 7.47 %

పై బిడ్డరు (4వ పిలువ నందు) వసూలు చేసిన మొత్తము నుండి 7.47% వారికి కమీషన్ చెల్లించుటకు టెండరు దాఖలు చేసియున్నారు. అందుపై సి.ఇ. గారి ఆదేశానుసారము సంప్రదింపులు జరుపగా, వసూలు చేసిన మొత్తముపై 7.37% నకు చేయుటకు అంగీకరించియున్నారు. మరియు సర్వీసు ట్యాక్సు అదనము.

అందుపై సదరు పై టెండర్లు అన్నియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.925 MA, dt.05-06-2013 ప్రకారము నియమించిన టెండరు కమిటీ నందు ది.26-07-2013న పరిశీలించుటకు ఉంచడమైనది. అందుపై టెండర్లు అన్నియు 4వసారి పిలిచినందున తక్కువ కమీషను కోరిన ఫర్మ్ వారికి ఇచ్చుటకు రికమండ్ చేసియున్నారు.

కావున, సర్కిల్-1 టెండరుదారుడైన మెస్సర్స్. శ్రీనివాసా ఇంజనీరింగ్ వర్క్స్, హైదరాబాదు వారికి వారు వసూలు చేసిన మొత్తములో కమీషను 7.44% చెల్లించుటకు.

సర్కిల్-2 టెండరుదారుడైన మెస్సర్స్: శ్రీనివాసా ఇంజనీరింగ్ వర్క్స్, హైదరాబాదు వారికి వారు వసూలు చేసిన మొత్తములో కమీషను 7.37% చెల్లించుటకు.

మరియు సర్వీసు ట్యాక్స్ అమలులో వున్న రేట్ల ప్రకారము వినియోగదారుని నుండి వసూలు చేసుకొనుటకు అనుమతి కోరడమైనది.

కావున, పై తక్కువ టెండరు సర్కిల్-1 & 2 విషయములో కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది. (ఆర్.సి.ఇ6-123772-I / 2012).

5/204- విజయవాడ నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా ఛార్జీలు ట్యాప్ రేటు, మీటరు రేటు పద్ధతిపై గలవి మరియు డ్రైనేజి ఛార్జీలు ప్రైయివేటు ఏజెన్సీల ద్వారా ప్రతి 2 నెలలకు ఒకసారి డిమాండు తయారు చేసి ఇచ్చుటకు మరియు పన్నులు వసూలు చేయుటకు సర్కిల్-3 నకు థర్డ్ పార్టీ ఏజెన్సీ ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలువగా ఈ క్రింది విధముగా బిడ్లు వచ్చియున్నవి.

1) <u>సర్కిల్ - 3</u>

1. మెస్సర్స్. భవానీ & కం., హైదరాబాదు, 7.31 %
2. మెస్సర్స్. కుమార్ ఎలక్ట్రికల్ వర్క్స్, హైదరాబాదు, 7.45 %

పై బిడ్డర్లలో తక్కువ టెండరుదారుడైన మెస్సర్స్ భవానీ & కం., హైదరాబాదు, 7.31% కమీషన్ వారికి చెల్లించుటకు టెండరు దాఖలు చేసియున్నారు మరియు సర్వీసు ట్యాక్సు అదనము. అందుపై సి.ఇ. గారి ఆదేశానుసారము సంప్రదింపులు జరుపగా, వసూలు చేసిన మొత్తముపై 7.22% నకు చేయుటకు అంగీకరించియున్నారు. మరియు సర్వీసు ట్యాక్సు అదనము.

అందుపై సదరు పై టెండర్లు అన్నియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.925 MA, dt.05-06-2013 ప్రకారము నియమించిన టెండరు కమిటీ నందు ది.26-07-2013న పరిశీలించుటకు ఉంచడమైనది. అందుపై టెండర్లు అన్నియు 4వసారి పిలిచినందున తక్కువ కమీషను కోరిన ఫర్మ్ వారికి ఇచ్చుటకు సిఫారసు చేసియున్నారు.

సర్కిల్-3 మెస్సర్స్ భవాని & కం., హైదరాబాదు వారికి వారు వసూలు చేసిన మొత్తములో కమీషను 7.22% చెల్లించుటకు.

మరియు సర్వీసు ట్యాక్స్ అమలులో వున్న రేట్ల ప్రకారము వినియోగదారుని నుండి వసూలు చేసుకొనుటకు అనుమతి కోరడమైనది.

కావున, పై తక్కువ టెండరు విషయములో కౌన్సిల్ వారి ఆమోదమునకు ప్రభుత్వమునకు సిఫార్సు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.ఇ6-123772-II / 2012).

6/205- విజయవాడ నగరానికి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీ చేతన్ ఆనంద్ గారు విజయవాడ మరియు చుట్టు ప్రక్కల ప్రదేశములలోని బాల బాలికలకు, యువతీ యువకులకు బ్యాడ్మింటన్ క్రీడలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యంత నాణ్యమయిన శిక్షణనిచ్చి ప్రతిభావంతులను తీర్చిదిద్దుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని దండమూరి రాజగోపాలరావు మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం నందు ఒక బ్యాడ్మింటన్ అకాడమీని స్థాపించదలచినాననియు, అందులకుగాను ఇండోర్ స్టేడియంలోని నాలుగు బ్యాడ్మింటన్ కోర్టులను ప్రతి రోజు ఉదయం గం.10.00ల నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు, మరియు సాయంత్రం గం.3.00ల నుండి గం.7.00 వరకు అనుమతించుచూ క్రీడాకారుల వసతి సౌకర్యముల కొరకు స్టేడియం నందలి 3 వసతి గదులను, పరిపాలనా కార్యకలాపముల కొరకు మరియొక గదిని కేటాయించగలందులకు కోరినారు.

సదరు శిక్షణకు కావలసిన కోచ్‌ల యొక్క జీత భత్యములు, నిర్వహణా ఖర్చులు వగైరాలు తామే భరించగలమనియు, అందు నిమిత్తం క్రీడాకారుల నుండి నామ మాత్రపు ఫీజు మాత్రమే వసూలుచేసి లాభాపేక్షలేని విధముగా అకాడమీని నడుపగలవాడననియు, సదరు కార్యక్రమమునకు నగరపాలక సంస్థ సహాయ సహకారములు అందజేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై సంవత్సరమునకు రూ.5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రము) లను నాలుగు దఫాలుగా నగరపాలక సంస్థకు అద్దెగా చెల్లించుచూ మరియు రూ.5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రము) లను వడ్డీలేని సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించు ప్రాతిపదికన, ప్రస్తుతము అమలులోయున్న ప్రభుత్వ ఉత్తర్వులకు, మరియు అగ్రిమెంటు కండీషన్లకు లోబడి, సదరు అకాడమీని "నగరపాలక సంస్థ చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ" గా పిలువబడు షరతుపై శ్రీ చేతన్ ఆనంద్ గారికి దండమూడి రాజగోపాలరావు మునిసిపల్ కార్పోరేషన్ ఇండోర్ స్టేడియం నందు గల నాలుగు బ్యాడ్మింటన్ కోర్టులను ప్రతి రోజు ఉదయం గం.10.00ల నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు, మరియు సాయంత్రం గం.3.00ల నుండి గం.7.00 వరకు అనుమతించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.Sports-132848 / 2013).

7/206- విజయవాడ నగరం, వాంబే కాలనీ దక్షిణ వైపున 60 అడుగుల రోడ్డు ప్రక్కన E, F మరియు G బ్లాకులు మరియు వాంబే కాలనీ ఉత్తరం వైపున 50 అడుగుల రోడ్డు ప్రక్కన F మరియు G బ్లాకుల వద్ద వున్న మున్సిపల్ ఖాళీ స్థలాలను కమీషనర్ గారు సిటీ ప్లానర్ గారు అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లతో తనిఖీ చేసి సదరు ఖాళీ స్థలాలలోని ఆక్రమణలు తొలగించి ఆక్షన్ ద్వారా అమ్ముటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు. పట్టణ ప్రణాళికా సిబ్బంది సదరు ఆక్రమణలను తొలగించియున్నారు. వాంబే కాలనీలోని సదరు ఖాళీ స్థలాలను (ప్లాటులు కాకుండా మిగిలిన స్థలాలు మరియు రిజర్వుడు ఖాళీ స్థలాలు కాకుండా) కొలిచి మొత్తం 72 ఖాళీ స్థలాల లిస్టు మరియు 13 స్థలాల లిస్టు ప్రకారం (లిస్టు జతపరచడమైనది) స్కెచ్‌లు రూపొందించడమైనది.

సదరు ఖాళీ స్థలాల లిస్టు 2లోని ఆస్తి వ.నెం.15లోని స్థలము గతంలో బాబు జగజ్జీవన్ రామ్ స్కూలు వారికి జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు ప్రకారం అమ్ముటకు ప్రతిపాదన ప్రభుత్వం వారికి పంపగా ప్రభుత్వం వారు తమ మెమో నెం.12446/J1/2010-4 ది.30.4.11న సదరు స్థలము బాబు జగజ్జీవన్ రామ్ స్కూలు వారికి అమ్ముటకు ప్రతిపాదన తిరస్కరించుచూ సదరు

స్థలము ఓపెన్ ఆక్షన్ ద్వారా రూల్స్ ప్రకారం అమ్ముటకు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

మరియు ప్రభుత్వం వారు గతంలో జి.ఓ.ఎం.ఎస్.నెం.419 ది.13.8.96 ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్సలలో ఆదాయం పొందుటకు ఎటువంటి ఉపయోగం లేని మున్సిపల్ ఖాళీ స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మకం చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు నిధులను మంచినీరు సప్లై, పార్కు, ప్లే గ్రౌండ్స్ అభివృద్ధికి ఉపయోగించవలసినదిగా సూచించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, వాంబే కాలనీలోని 60 అడుగుల మరియు 50 అడుగుల రోడ్ల ప్రక్కన మరియు రైల్వే ట్రాక్ ప్రక్కన వున్న E, F & G హౌసింగ్ బ్లాకుల వద్ద వున్న మొదటి లిస్టులోని 72 ఖాళీ స్థలాలు నగరపాలక సంస్థ వారికి ఎటువంటి ఉపయోగము లేదు, అనగా సదరు స్థలాలు 50 చ.గలు కన్నా తక్కువగా వుండి క్రమమైన కొలతలతో లేవు. కొంత మంది ప్రక్కన వున్న స్థల యజమానులు సదరు చిన్న బిట్స్‌ను నామినల్ రేటుకు విక్రయించవలసినదిగా ధరఖాస్తు చేసుకుని వున్నారు.

మరియు సదరు వాంబే కాలనీలోని ఆస్తుల వ. నెం.11 నుండి 23 వరకు గల రెండవ లిస్టులోని (లిస్టు జతపరచడమైనది) మొత్తం 13 స్థలాలు ఎక్కువ విస్తీర్ణం అనగా 100 చ.గల నుండి 3000 చ.గల వరకు వున్నందున కార్పోరేషన్ వారి భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఉపయోగించుకొనవచ్చునని, సదరు స్థలాలలోని 1000 చ.గ.ల స్థలాలను ప్రజా ఉపయోగం నిమిత్తం వుంచి, మిగిలిన స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు ప్రతిపాదించడమైనది.

కావున వాంబే కాలనీలోని E,F,G హౌసింగ్ బ్లాకులు వద్ద 60 అడుగుల రోడ్డు 50 అడుగుల రోడ్డు ప్రక్కన వున్న నగరపాలక సంస్థకు చెందిన పైన తెలిపిన రెండు లిస్టులలోని 1000 చ.గల పైన వున్న వాటిని మినహాయించి మిగిలిన ఖాళీ స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.G1-137800 / 2013)

8/207- సి.ఆర్. నెం.1/166 ది.30.03.2013 కౌన్సిల్ తీర్మానము ప్రకారము ఈ క్రింది విధముగా మంచినీటి సరఫరా మరియు డ్రైనేజి చార్జీలు కంట్రీబ్యూషన్ చార్జీలు మార్పు చేయడమైనది.

<u>నీటి సరఫరా ట్యాప్ రేటు పద్ధతి పై</u>

<u>Annexure-1</u>

| వరుస నెం. | పన్నులు వివరాలు | నీటి పన్ను నెలకు | కేటగిరి |
|---|---|---|---|
| 1 | ఇంటి పన్ను 0.00 నుండి 175/- | 70/- | IA1 |
| 2 | ఇంటి పన్ను 176/- నుండి 500/- | 110/- | IA2 |
| 3 | ఇంటి పన్ను 501/- నుండి 1000/- | 175/- | IA3 |
| 4 | ఇంటి పన్ను 1001/- నుండి 1500/- | 200/- | IA4 |
| 5 | ఇంటి పన్ను 1501/- నుండి 5000/- | 300/- | IA5 |
| 6 | ఇంటి పన్ను 5001/-పైబడు | 400/- | IA6 |

| వాటర్ మీటర్ రీడింగ్ పన్ను విధానము | | | |
|---|---|---|---|
| వరుస నెం. | మీటర్ రీడింగ్ కేటగిరి | నీటి పన్ను నెలకు (Domestic) | కేటగిరి |
| 7 | నీటి మీటర్ రీడింగ్ 0 నుండి 3KL | 300/- | IB1 |
| 8 | నీటి మీటర్ రీడింగ్ 3KL నుండి 9KL | 300/- | IB2 |
| 9 | నీటి మీటర్ రీడింగ్ 9KL నుండి 18KL | 300/- + (12/- per KL above 9 KL) | IB3 |
| 10 | నీటి మీటర్ రీడింగ్ 18KL నుండి 25KL | 408/- + (15/-per KL above 18 KL) | IB4 |
| 11 | నీటి మీటర్ రీడింగ్ 25KL నుండి 50KL | 513/- + (20/- per KL above 25 KL) | IB5 |
| 12 | నీటి మీటర్ రీడింగ్ 50KL పై బడు | 1013/- + (25/- per KL above 50 KL) | IB6 |

| వాటర్ మీటర్ రీడింగ్ పన్ను విధానము | | | |
|---|---|---|---|
| వరుస నెం. | మీటర్ రీడింగ్ కేటగిరి | నీటి పన్ను నెలకు (Non- Domestic) | కేటగిరి |
| 7 | నీటి మీటర్ రీడింగ్ 0 నుండి 3KL | 300/- | IC1 |
| 8 | నీటి మీటర్ రీడింగ్ 3KL నుండి 9KL | 300/- + (20/- per KL above 3KL) | IC2 |
| 9 | నీటి మీటర్ రీడింగ్ 9KL నుండి 18KL | 420/- + (25/- per KL above 9KL) | IC3 |
| 10 | నీటి మీటర్ రీడింగ్ 18KL నుండి 25KL | 645/- + (30/- per KL above 18KL) | IC4 |
| 11 | నీటి మీటర్ రీడింగ్ 25KL నుండి 50KL | 855/- + (35/- per KL above 25KL) | IC5 |
| 12 | నీటి మీటర్ రీడింగ్ 50KL పై బడు | 1730/- + (50/- per KL above 50KL) | IC6 |

భూగర్భ డ్రైనేజి

## Annexure-2

| వరుస నెం. | పన్నులు వివరాలు | సీవరేజి పన్ను నెలకు | కేటగిరి |
|---|---|---|---|
| 1 | ఇంటి పన్ను 0.00 నుండి 175/- | 20/- per water closet | IA |
| 2 | ఇంటి పన్ను 176/-పై బడు | 30/- per water closet | IB |
| 3 | కమర్షియల్ | 50/- per water closet | IC |

ప్రస్తుతము మంచినీటి ఛార్జీలు మీటర్ పద్దతిపై గల వాటిని మాత్రమే పత్రినెల ప్రైవేటు ఏజెన్సీల ద్వారా బిల్లులు తయారు చేసి యివ్వబడుచున్నవి. ట్యాప్ రేటు పద్దతిపై గల కుళాయిలకు మరియు డ్రైనేజి ఛార్జీలు ప్రతి 6 నెలలకు ఇంటి పన్ను డిమాండు నందు నమోదుచేసి వసూలు చేయుచున్నాము. అందు వలన మంచినీటి ఛార్జీలు బకాయిలు ఎక్కువ అగుచున్నవి. మరియు కౌన్సిల్

తీర్మానము నందు సి.ఆర్. నెం.1/166 ది.30.03.2013 నందు రెండు నెలలకు ఒకసారి నీటి సరఫరా మరియు డ్రైనేజి పన్నులు వసూలు చేయుటకు ఆదేశించటమైనది.

కావున మంచినీటి సరఫరా ఛార్జీలు ట్యాప్ రేటు, మీటర్ రేటు పద్ధతిపై గలవి మరియు డ్రైనేజి ఛార్జీలు ప్రయివేటు ఏజెన్సీల ద్వారా ప్రతి 2 నెలలకు ఒక్కసారి డిమాండు తయారుచేసి ఇచ్చుటకు మరియు పన్నులు వసూలు చేయుటకు థర్డ్ పార్టీ ఏజెన్సీ ఏర్పాటు చేయుటకు మరియు టెండర్లుపిలిచిన చర్యను క్రమబద్ధీకరించుటకు (Ratification) చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది. (Rc.E6-123772/2012)

9/208- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ స్టేడియం భూగర్భ నీటి ఊట వలన పూర్తిగా పాడైపోయి శిధిలావస్థకు చేరి క్రీడా కార్యక్రమములు నిర్వహించుటకు మరియు సాధన చేయుటకు అనువుగా లేనందున సదరు స్టేడియంనకు మరమ్మత్తులుచేసి తిరిగి వినియోగములోనికి తీసుకువచ్చుటకుగాను రూ.67.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

ప్రస్తుతము పై పనులను చేపట్టుటకుగాను అగు ఖర్చు మొత్తము రూ.67.00 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ భరించగల ఆర్థిక పరిస్థితి లేనందున సదరు మొత్తము మంజూరు చేయుటకుగాను ప్రభుత్వము వారిని కోరుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.Sports-122036/13).

10/209- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం మరియు మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియంల యందు క్రీడా సౌకర్యములు మెరుగుపరచి మరింత సౌకర్యవంతంగా తీర్చి దిద్దుటకుగాను ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం నందు 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయుటకుగాను రూ.4,64,45,000/-లతో మరియు మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియం నందు ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ ఏర్పాటు చేయుటకుగాను రూ.3,70,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ పై పనులను చేపట్టుటకుగాను అగు ఖర్చు మొత్తము రూ.8,34,45,000/-లను ఆర్థికముగా భారమై యున్నందున సదరు పనులను చేపట్టుటకు ఆర్థిక సహాయ సహకారములు అందించుటకుగాను ప్రభుత్వము వారికి లేఖ వ్రాయడమైనది.

అందుపై రాష్ట్ర ప్రభుత్వము వారు సానుకూలముగా స్పందించి సదరు పనులను చేపట్టుటకు కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చవలసినదిగా కోరుతూ Sports Authority of India వారికి సిఫారసు చేసియున్నారు.

అందుపై సదరు పనులు చేపట్టుటకు ఆర్థిక సహకారము కొరకు ప్రభుత్వము వారికి లేఖ వ్రాసిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుచూ తదుపరి చర్యల కొరకు Sports Authority of India వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకుగాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.Sports-108168/13).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

| ***COUNCIL MEETING RESOLUTIONS RESOLVED IN THE MEETING HELD ON 05-09-2013*** | | | |
|---|---|---|---|
| **Sl. No** | **Section** | **Subject in Brief** | **Remarks** |
| 1 | Engg. | Amendments to the works to be taken up under the financial assistance of 13th Finance Commission to a tune of Rs.1978.02 lakhs. | ఆమోదించడమైనది. |
| 2 | Engg. | Construction of ROB at Gunadala and Approach road, ROB at Singh Nagar Vambay Colony and RUB at Madhura Nagar under JNNURM Transition Phase. | ఆమోదించడమైనది. |
| 3 | Engg. | Construction of ROB at Gunadala and Approach road, ROB at Singh Nagar Vambay Colony and RUB at Madhura Nagar under JNNURM Transition Phase. Permission to be accorded from the Govt., to allot the work to the lowest tenderer. | ఆమోదించడమైనది. |
| 4 | Engg. | Collection of water charges on tap rate and meter rate and drainage charges through private agencies:<br>1) M/s.Srinivasa Engineering works, Hyd., at 7.49% as commission for Circle-I.<br>2) M/s. Srinivasa Engineering Works, Hyd., at 7.47% as commission for Circle-II.<br>After finalization of Tenders @ 7.44% and 7.37% respectively. | ఆమోదించడమైనది. |
| 5 | Engg. | Collection of water charges on tap rate and meter rate and drainage charges through private agencies:<br>M/s.Bhavani & Co., Hyd., at 7.31% as commission for Circle-III.<br>After finalization of Tenders @ 7.22% respectively. | ఆమోదించడమైనది. |
| 6 | Sports Cell | Permission to Sri Chetan Anand to run Chetan Anand Badminton Academy at DRR Indoor Stadium for imparting training to youth in Badminton on payment of annual lease amount of Rs.5.00 lakhs in four equal instalments and an amount of Rs.5.00 lakhs towards security deposit returnable without interest. | "స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఇండియా" వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7 | Town Planning | Permission to sell the 72 sites of Vambay Colony in the first list through tender-cum-open auction since the area of each one of the 72 sites is less than 50-60 Sq.Yds., and their measurements and boundaries are not in order. The 13 sites measuring 100-3000 Sq.Yds., may be retained with the Corporation. | స్పెషల్ ఆఫీసర్ గారు వ్యక్తిగత తనిఖీ చేసిన తదుపరి తగు నిర్ణయము తీసుకొనుటకుగాను తీర్మానించడమైనది. |

| | | | |
|---|---|---|---|
| | | **Table Subject for Council Meeting :** | |
| 8 | Engg. | Revised tariff for collection of water charges and drainage contribution charges on tap rate system and meter reading system as per the statements shown in the preamble and the action taken by this office in calling the tenders to collect the water charges through third party may be ratified. | ఆమోదించడమైనది. |
| 9 | Sports Cell | Providing of 67 lakhs by AP State Govt., for making repairs to the Chennupati Ramakotaiah Mpl.Corporation Stadium. | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 10 | Sports Cell | Financial assistance from the Sports Authority of India to a tune of Rs.8,34,45,000/- for providing amenities and synthetic track in IGMS Complex and Makineni Basava Punnaiah Vja.Mpl.Corporation Stadiums. | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |

**సం./-**
**టి.రామగోపాల్**
**సెక్రటరీ ఇన్‌ఛార్జి,**
**నగరపాలక**
**సంస్థ,**
**విజయవాడ**

**సం./- బుద్ద ప్రకాష్ యం. జ్యోతి,**
**ప్రత్యేక అధికారి,**
**నగరపాలక సంస్థ, విజయవాడ మరియు**
**జిల్లా కలెక్టరు, కృష్ణా.**

// నకలు //